

# కుంభ రాశి ఫలితములు

**ధనిష్ఠ 3,4 పాదములు (గూ, గే)**
**శతభిషం 1,2,3,4 పాదములు (గో, సా, సీ, సు)**
**పూర్వాభాద్ర 1,2,3 పాదములు (సే, సో, దా)**

**ఆదాయం-11 వ్యయం-5 రాజయోగం-5 అవమానం-6**

కుంభరాశి వారికి ఈ సం॥ **గురువు** ఏప్రిల్ 21 వరకు మీనం(ద్వితీయం) లోను తదుపరి సం॥ చివరి దాకా మేషం (తృతీయం) లోను సంచరిస్తు వ్యతిరేకఫలితాలు. **శని** సం॥ అంతా కుంభం(జన్మం) లో సంచరిస్తు వ్యతిరేక ఫలితాలు. అక్టోబర్ 30 వరకు **రాహువు** మేషం(తృతీయం)లో తదుపరి సం॥ చివరిదాకా మీనం (ద్వితీయం) లో సంచరిసూ మిశ్రమ ఫలితాలు. అక్టోబర్ 30 వరకు **కేతువు** తుల(నవమం) లోను తదుపరి సం॥ ఆఖరుదాకా కన్య(అష్టమం)లో సంచరిస్తు వ్యతిరేకఫలాలు. ఆగస్ట్ 18 నుండి అక్టోబర్ 3 దాకా **అష్టమ కుజుడు.**

ఈ సం॥ గోచారం పరిశీలింపగా ఈ రాశి స్త్రీ/పురుషులకు జన్మంలో శని, 3వఇంట గురువు, 2వఇంట రాహువు, అష్టమంలోకేతువు చాలా ఇబ్బందికలిగించును. జన్మంలో ఏలినాటి శని, సహనంతో పనిచేస్తే శని విశేషయోగాన్ని ఇస్తారు. ఆర్థిక మాంద్యం ఉంటుంది. పనివిషయంలో ఇతరులమీద ఆధారపడితే అంతేసంగతులు. ఇంట్లో అనేక చిక్కులు, పరస్పరవిరోధం పెరుగడం, ప్రశాంతత లేకపోవటం జరుగును. ఎంతవెతికినా మంచిసంబంధాలు కుదరటం కష్టం అవుతుంది. కష్టాలుతీరి భోగం అనుభవించే అవకాశం వచ్చినా పాతవిషయాలు చింతన చేస్తూ దుఃఖిస్తారు. ప్రథమార్థంలో తీర్థయాత్రలు చేస్తారు. గతంలో చేసిన తప్పిదాలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటారు. నూతన ప్రయత్నాలకు అధికశ్రమ అవసరం. కోర్టు వ్యవహారాలు అనుకూలించవు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. విదేశీ ప్రయత్నాలు ప్రథమార్థంలో కొంత అనుకూలించును.

ఉద్యోగులకు శ్రమఅధికం, గుర్తింపు ప్రయోజనం నామమాత్రం. ఇష్టంలేని దూర ప్రాంతాలకు బదిలీ జరుగును. అందరూ ఒత్తిడికి గురిచేస్తారు. మీతోటి పనివారివల్ల అనేక ఇబ్బందులు. నూతనప్రయత్నాలు ఆలస్యమగును. వ్యాపారస్థులు ఎప్పటికప్పుడు కొత్త సమస్యలు. ప్రస్తుత మార్కెట్టుకు అనుకూలంగా వేగంగా పనిచేయలేరు. కొన్ని అవకాశాలు చేజార్చుకుంటారు. ప్రయాణాలవల్ల శారీరక శ్రమ, అలసట, ఖర్చులు పెరుగును. నూతన వ్యాపారాలకు కష్టకాలం. రాజకీయనాయకులకు అన్నివైపులా సమస్యలు. గురు,శని,రాహు బలంలేక అన్నిపనులు మధ్యలోనే ఆగుతూ ఉండును. నరదృష్టి పెరుగుతుంది. అన్ని పనులు సొంతంగా చేసుకుంటేనే మంచిది. ఇతరులను నమ్మి మోసపోయే పరిస్థితి వస్తుంది. ఉన్న ప్రాంతం కాకుండా వేరే చోట పనిచేయవలసి వస్తుంది. దైవబలం పెంచుకునే ప్రయత్నం చేస్తారు.

విద్యార్థులకు గురుబలంలేక, జన్మ శనివల్ల జ్ఞాపకశక్తి తగ్గును. అవసరమైనప్పుడు చదివినవి గుర్తుకురావు. చెడుసావాసాలవల్ల ఇబ్బందిపడుదురు. విదేశీ ప్రయత్నాలు అధికశమతో సిద్ధించును. రైతులకు గడ్డుకాలం. నిరుత్సాహంగా ఉంటారు. పంటచేతికొచ్చే సమయానికి పనివారు దొరక్క మీరే సొంతంగా పనిచేసుకుంటారు. కౌలువల్ల ఇబ్బంది వస్తుంది. సేంద్రియ యరువుల వాడకంతో మంచి దుగుబడి సాధిస్తారు. పౌల్ట్రీ, పశు, డైరీ వ్యాపారాలు లాభిస్తాయి.

**స్త్రీలకు** ఇంటాబయటా ప్రశాంతత లోపిస్తుంది. చేయువృత్తిలో సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. ఆరోగ్యం సహకరించదు. ఇతరుల విషయాలమీద దృష్టి తగ్గించి సొంతపనులమీద శ్రద్ధ పెట్టినచో పనులు సిద్ధిస్తాయి. సంతాన ప్రయత్నాలలో ఆలస్యం. గర్భిణీలకు ఆరోగ్యం ఇబ్బందిపెట్టును. నిత్యం సౌందర్యలహరి, దక్షిణామూర్తి స్తోత్ర పఠనం అవసరం.

**ధనిష్ఠ నక్షత్రం:** ఆదిలో మంచి లాభాలు వస్తాయి. ప్రయాణాలలో కొత్తపరిచయాలు ఏర్పడతాయి. విదేశీ యానం చేస్తారు. దాంపత్య సమస్యలు సర్దుకుంటాయి. అక్టోబర్, నవంబర్ లో అనేకచికాకుల వచ్చి తగ్గుతాయి. తదుపరి మిశ్రమ ఫలితాలు. ఉద్యోగ వ్యాపారాలలో ఒడుదొడుగులు ఉంటాయి. వ్యర్థఆలోచనలతో సమయం వృధాచేస్తారు.

**శతభిషం నక్షత్రం:** ఉద్యోగవ్యాపారంలో గతంలో కంటే ఊహించని లాభాలు వస్తాయి. భౌతిక, దాంపత్య సుఖాలు అనుభవిస్తారు. విలాసవంతంగా జీవితం గడుస్తుంది. అయిన మనసుకు శాంతి ఉండదు. తెలియని మనోవేదన, సమస్యచింతన ఎక్కువవుతుంది. గర్భిణీలు ఆలోచన నియంత్రించుకోవాలి. పరులతో కఠినంగా మాట్లాడతారు.

**పూర్వాభాద్ర నక్షత్రం:** ప్రయాణాలలో జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలు జరిగేపరిస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలించి, నచ్చిన జీతం లభిస్తుంది. కుటుంబసౌఖ్యం ఉన్నది. వ్యాపారంలో లాభాలు పొందుతారు, ఇతరప్రాంతాలకు విస్తరింపజేస్తారు. సంతానం వల్ల కీర్తి, పేరు పొందుతారు. తీర్థయాత్రలు చేస్తారు.

**శాంతి:** నవగ్రహశాంతి అవసరం. గురు-శనివారాలు మౌనంతోపాటు, నిత్యం సూర్యోదయం లోపు దక్షిణామూర్తి ధ్యానం వల్ల కాలం అనుకూలిస్తుంది. దేవాలయంలో సేవ చేయటం, పేదలు పెద్దలు/గురువులు/వృద్ధులను సేవించడం వల్ల శీఘ్రఫలితాలు.

COPYRIGHTS: మార్తి. శివరామ యజ్ఞనారాయణ శర్మ సిద్ధాంతి

TELUGU RASI PHALALU 2023-2024 (YEARLY & MONTHLY) TELUGUCALENDARS.IN | Read Disclaimer